# కల్యాణం.. కమనీయం


అందోల్ : జోగిపేటలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు


మునిపల్లి: చిన్నచెల్మెడ లో వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ


గుమ్మడిదల: సీతారాముడి కల్యాణంలో భాగంగా పల్లకీ సేవలో భక్తులు


జహీరాబాద్ పట్టణంలోని రామమందిరంలో స్వామివారికి డోలారోహణం చేపడుతున్న భక్తులు


సంగారెడ్డి కలెక్టరేట్/కంది : సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో పాల్గొని పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బీఆర్ఎస్ నాయకులు విజయేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బుచ్చిరెడ్డి తదితరులు


కల్హేర్‌లో శ్రీరామ మందిరంలో నిర్వహిస్తున్న వేడుకలు


పటాన్‌చెరులో సీతారాములు కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ దంపతులు, భక్తులు


అమీన్‌పూర్‌లోని బీరంగూడ మండే మార్కెట్లో నిర్వహించిన సీతా రాముల కల్యాణంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆదివారం సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. కల్యాణంలో తలంబ్రాలు పోసి భక్తులు పులకరించి పోయారు. ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల వద్ద నిర్వాహకులు పెద్ద ఎత్తున భక్తులకు అన్నదానం చేశారు.

-సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్
నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 6


రామచంద్రాపురం : ఆర్సీపురంలోని ఆర్ఆర్‌నగర్‌లో సీతారాముల కల్యాణంలో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు


హత్నూర: నవాబుపేటలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


నారాయణఖేడ్ : శ్రీరామ మందిరంలో స్వామివారిని దర్శించుకొని పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దంపతులు


కొండాపూర్ : గంగారంలో పాల్గొన్న భక్తులు


కోహీర్ : దిగ్వాల్ సీతారామాంజనేయ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


అమీన్‌పూర్: సీతా రాముల కల్యాణంలో హారతి ఇస్తున్న పండితులు


జిన్నారం లో జరుగుతున్న కల్యాణంలో పాల్గొన్న భక్తులు


పుల్కల్ లో జరుగుతున్న సీతారాముల కల్యాణంలో పాల్గొన్న మహిళలు


మనూరులో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

జహీరాబాద్, ఏప్రిల్ 6 : సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించ వచ్చని హద్నూర ఎస్సై చల్ల రాజశేఖర్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముంగి, రేజింతల్, న్యాల్‌కల్, హద్నూర్, గంగ్వార్ తదితర గ్రామాల్లో చౌరస్తాలు, ప్రధాన రోడ్డు మార్గాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలకంగా వ్యవహరిస్తాయన్నారు. అందరూ సీసీ కెమెరా ప్రాముఖ్యత తెలుసుకొని వాటిని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## యువతి అదృశ్యం


ప్రవళిక (ఫైల్)

పుల్కల్, ఏప్రిల్ 6 : యువతి అదృశ్యమైన సంఘటన ఆదివారం మండల కేంద్రమైన పుల్కల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుల్కల్ గ్రామానికి చెందిన మైసన్నగారి ప్రేమ్ కుమార్ కూతురు ప్రవళిక (20) ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లింది. తండ్రి ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు.

## అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలి


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్

సదాశివపేట, ఏప్రిల్ 6 : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చలేరని విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మండల నాయకులు రమేశ్ గౌడ్, ఏసోబు, భూషణం, అనిల్, ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి

గుమ్మడిదల, ఏప్రిల్ 6 : ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారం ఇటుక బట్టీల రోడ్డు మీదుగా మద్ది జైపాల్‌రెడ్డి(34) బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. ఈక్రమంలో ఇటుకబట్టీలకు చెందిన ట్రాక్టర్ అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇటుకబట్టీల రోడ్డు గుంతలమయంగా మారడంతో పాటు బట్టీల వాహనాలు అతివేగంగా నడవడం వల్లే తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కఠినంగా శిక్షించించాలని డిమాండ్ చేశారు.

## దేవాలయాల్లో చోరీలను ఛేదించిన పోలీసులు

గుమ్మడిదల, ఏప్రిల్ 6 : దేవాయాల్లో తరుచూ జరుగుతున్న చోరీలను గుమ్మడిదల పోలీసులు ఛేదించారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో సీఐ నయీముద్దీన్, ఎస్సై మహేశ్వర్‌రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో చోరీల వివరాలను వెల్లడించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం షాబాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్‌ఫయాజ్. చాపల సంజీవ్‌ప్రైవేట్ ఉద్యోగులు. ఇద్దరు కలిసి గుమ్మడిదల, రాంరెడ్డిబావి, కానుకుంట, నల్లవల్లి గ్రామాల్లో రాత్రి వేళలో తిరుగుతూ గ్రామానికి బయట ఉన్న దేవాలయాలను హుండీలను పగల గొట్టి నగదును దొంగిలించేవారు. ఆదివారం గుమ్మడిదల సీసీఎస్ పోఈసులు కలిసి వారిని అదుపులోకి తీసుకొని నుంచి రూ. 25 వేల నగదు, ఒక పల్సర్ బైక్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. వీరిలో షేక్‌ఫయాజ్‌పై 33 దొంగతనం కేసులు, చాపల సంజీవ్‌పై 26 కేసులు ఉన్నాయని సీఐ వెల్లడించారు.


దొంగలను రిమాండ్‌కు తరలిస్తున్న పోలీసులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత


సదాశివపేట : సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, ఏప్రిల్ 6 : ఆపత్కాలంలో నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో మండల పరిధిలోని 46 మందికి, పట్టణ పరిధిలోని 28 మంది మొత్తం 74 మంది లబ్ధిదారులకు రూ. 17.11లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆరిఫోద్దీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో..**

నారాయణఖేడ్, ఏప్రిల్ 6 : నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట్ గ్రామానికి చెందిన నవీనకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును ఆదివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. నాయకులు ఎం.ఏ. నజీబ్, నగేశ్, జగదీశ్వర్‌చారి, పండరి, పోచయ్య, ఇస్మాయిల్, దస్తగిరి తదితరులు ఉన్నారు.


నారాయణఖేడ్ : సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## బీరప్పస్వామికి బోనాలు

రాయికోడ్, ఏప్రిల్ 6 : మండల పరిధిలోని మహ్మదాపూర్‌లో ఆదివారం బీరప్ప స్వామికి బోనాలు తీశారు. బీరప్పస్వామి జాతర సందర్భంగా గొల్ల కురుమలు గ్రామ శివారులో ఉన్న బీరప్ప స్వామి ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.


మహ్మదాపూర్‌లో బీరప్పస్వామికి బోనాలు తీస్తున్న గ్రామస్తులు

# తుది దశకు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు

- జహీరాబాద్ పట్టణంలో రూ. వంద కోట్లతో నిర్మాణ పనులు
- త్వరలోనే అందుబాటులోకి రానున్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి, రోడ్లు
- తీరనున్న వివిధ రాష్ట్రాల ప్రజలు, వాహన చోదకుల ట్రాఫిక్ కష్టాలు


జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా సమీపంలోని నిర్మాణ పనులు పూర్తయ్యిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి

జహీరాబాద్, ఏప్రిల్ 6 : జహీరాబాద్ పట్టణ సమీపంలోని ఈద్గా సమీపంలో కొనసాగిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను తది దశకు చేరుకున్నాయి. రైలు వచ్చిందటే.. ఇక అగాల్సిన పనిలేదు. దీంతో స్థానిక పట్టణం మీదుగా రాకపోకలు సాగించే తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంత ప్రజలు, వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. హైదరాబాద్–ముంబయి మార్గాలకు వెళ్లే 65వ జాతీయ రహదారి జహీరాబాద్ పట్టణ గుండా వెళ్తుంటారు. జహీరాబాద్ పరిసరా గ్రామాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన ప్రజలు, వాహనచోదకులు ప్రతి రోజు పట్టణానికి ఈ రోడ్డు మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు మార్గంలోని ఈద్గా సమీపంలో రైల్వే లేన్ ఉండడంతో రైళ్ల రాకపోకలు సాగించే సమయంలో సంబంధిత సిబ్బంది గేటు మూసివేస్తుంటారు. ఈ రైల్వే లేన్ మీదుగా సంగారెడ్డి, వికారామాద్ జిల్లాలోని జహీరాబాద్, కోహీర్, మెటల్‌కుంట, కర్ణాటకలోని బీదర్, ఉద్గీర్, నాందేడ్, పూర్ణ, శిరిడి, బెంగళూర్, తిరుపతి, కాకిజన తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు 10–15 నిమిషాలకు ఒక సారి ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లతో గూడ్స్ రైళ్లు కూడా వెళ్తుంటాయి. ఈ సమయంలో రైల్వే సిబ్బంది గేటు మూసివేస్తుంటారు. దీంతో కిలో మీటర్ మేరకు వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ కావడంతో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటారు. దీంతో వారు ఎటు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నియంత్రణ కోసం రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మంత్రిగా ఉన్న హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. రూ. వంద కోట్లనిధులను మంజూరు చేయించారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ అప్పట్లో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి, సీసీ రోడ్లు తదితర పనులను వేగంగా చేపట్టారు. ఆ తర్వాత బిల్లులు సకాలంలో రాకపోవడంతో పనులు నత్తనడకన కొనసాగాయి. పలుమార్లు సంబంధిత అధికారులు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకువచ్చి పనులను కొనసాగేలా చేశారు. ఆ తర్వాత కూడా చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు మళ్లీ కాంట్రాక్టర్‌కు చెల్లించకపోవడంతో నిలిపివేశారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను నిలిచిపోవడంతో ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే ప్రజలు, వాహనచోదకుల ఇబ్బందులు పడుతుండంతో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బిల్లులను మంజూరు చేయించారు. దీంతో కాంట్రాక్టర్ ఫ్లైఓవర్ బ్రిడ్జితో, సర్వీసు రోడ్డుతో పాటు రెండు వైపులా రహదారి అనుసంధానం, డివైడర్ పనులు పూర్తయ్యాయి. మొగుడంపల్లికి వెళ్లే చౌరస్తాలో సీసీ రోడ్డు, బీదర్ చౌరస్తాలో రోడ్డు విస్తరణ పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై లైటింగ్, రోడ్డు మార్గంలో భద్రతా చర్యల కోసం సైనింగ్ బోర్డులు తదితర పనులు మాత్రమే మిగిలిపోయని సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు పేర్కొన్నారు.

## జహీరాబాద్‌లో భారీ శోభాయాత్ర

జహీరాబాద్, ఏప్రిల్ 6 : శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా జహీరాబాద్ పట్టణంలో భారీ శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా వేలాది మంది భక్తుల జై శ్రీరామ్ అనే నినాదాలతో శోభాయాత్ర మార్మోగింది. ఈ శోభాయాత్రకు సినీ నటుడు మంచు మనోజ్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందుబందుస్తును ఏర్పాటు చేశారు.

**హాజరైన సినీ నటుడు మంచు మనోజ్**


శోభాయాత్రకు భారీగా హాజరైన భక్తులు, పాల్గొన్న సినీనటుడు మంచు మనోజ్



## మండుతన్న ఎండలు.. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు


నిర్మానుష్యంగా అల్లాదుర్గం-మెటల్‌కుంట రోడ్డు

జహీరాబాద్, ఏప్రిల్ 6: భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ నిప్పులు కురిపిస్తున్నాడు. వీటికి తోడు వడగాల్పులు, ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోవడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేందుకు జంకుతున్నారు. అత్యవసరం అనుకుంటే ఉదయమే ప్రయాణమవుతున్నారు. మధ్యాహ్న వేళ బయటకు రావడం పక్కన బెడితే శరీరంలో నీటి శాతం తగ్గుతుందని, దీంతో ఎండల తీవ్రతకు తట్టుకోలేక మృత్యువాత పడే అవకాశం ఉందని, తగుజాగ్రతలు పటిస్తే మంచిదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్న సమయాల్లో వీలైనంత వరకు బయటకు రాకపోవడం ఉత్తమని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.


నల్లవల్లిలో డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా శ్రీరాముడి కల్యాణోత్సవంలో స్వామి వారిని వేడుకుంటున్న మహిళలు, జేఏసీ నాయకులు. -గుమ్మడిదల, ఏప్రిల్ 6